"మరి—అమ్మాయిగారికి ఈ విషయం తెలుస్తే సుఖపడ తారను కొంటానండి—"

"ఆతనిసంగతి అదికూడ తెలుసుకోవడమే మంచిది. ఇంతగా దానిని నమ్మించి యిండ్లలో చేరి యితర స్త్రీలతో పరిచయాలుకల్పించు కొని తన చంచలబుద్ధిని కనబర్చుకొన్నాడు."

"జానకమ్మగారికి మాత్రం బుద్ధి ఉండక్కర్లేదండీ' పరాయి మొగాడితో అంత చనువుగా శగీరంయిచ్చి మాట్లాడడానికి."

"అవును. అదీనిజమే యౌవనబిగిలో తన ధర్మాన్ని మరచి చరిస్తూంది. నాయింటిలోచేరి నా గుండెకే కుంపటిపెట్ట సంకల్పించు కొన్నది కాబోలు. నా భానుజీవితంలో విషపురుగై —"

"అమ్మా—భానుగారి స్వభావం నాకు తెలుసు. ఈవిష

యం విన్నారంటే విరాకంటే పట్టుదల ఎక్కువ గనక భానుగారు మనస్సు మార్చుకొని తనకా పెండ్లి వద్దనిచెప్పి వేస్తారు"

"అవును. ప్రేమలేనిపెండ్లి దానికి అక్కరలేదని చెప్పివేస్తుంది. మగవాళ్ళు చంచలస్వభావులు. వాళ్ళమనస్సు తుమ్మెదలా ప్రతి పుష్పంమీద వాలచూస్తుంది ఆసంఘటనలు భానుతో చెపుతే దాని మనస్సు పాడుచేసిన దాన్నవుతాను. తొందరపడి ఈ విషయాలు దానికి ఎరుగపరచకూడదు. కేశవరావే దానికి తగినభర్త అతనినే ఆమెకు సమకూర్చ ప్రియత్నించాలి."

"సంబంధం మంచిదైనప్పుడు పోనివ్వకండమ్మా."

"రంగయ్యా—"

"అమ్మా!—"

'ఈ విషయం భానుకి తెలుపవద్దు. అదిచాల బాధపడుతుంది"

"చిత్తం. చెప్పనండి."

'అసల ఈవిషయం నాకు తెలిసినట్లు జానకికి కూడ తెలియ కూడదు. తెలిసిందా?—"

"ఆ. అలానేనండి. ఆమెకు మాత్రి ఎందుకు చెపుతానండి నేను—"

"—ఊ—అందుచేతనే అతని చూపులన్నీ ఆజానకిమీద ఉండేవి. దానిని కాఫీ తెమ్మనేవాడు, పైగా విధవస్త్రీలపెండ్లి విషయంలో వివాహానికి వాళ్ళు అర్హులని కాగితాలమీద చెడవ్రాసే వాడు దీనినిబట్టిచూస్తే జానకిని అతడు ప్రేమిస్తూన్నాడేమో!'

"ప్రేమ కాకపోతే ఏటండీ అదంతా అసలుసంద కాదు."

"అవును ప్రేమిస్తూన్నాడు పెండ్లికాలంలో జానికినే వివాహం చేసుకొంటానని కూడ అనగలడు. అతనిముందు చేష్టలు అన్నీ పరికించి జ్ఞప్తికి తెచ్చుకొని యోచిస్తే జానకిపట్ల అతనికి గలప్రేమ యిప్పుడు అర్థమాతూంది నాకు"

"కానీ—ఆయన ఆ జానకమ్మనే కావాలంటే మరి భాను అమ్మాయిగారికి మనసు బాధపడదూ?—"

"అలా జరుగకుండ ప్రయత్నిస్తాను. ఈ విషయం నీవు ఎవరితోనూ అనకుండ ఊరుకో నేను తగిన మార్గం యోచించి"

"అమ్మగారూ—ఒక్కలాగ చేయకూడదండీ!-"

"ఏమిటి-"

"ఆయన ఊరువిడిచి పలాను రేపు వెళుతున్నారుగా. ఆయన తిరిగి వచ్చేలోపల జానకమ్మగారికి మరియొకరితో వివాహం చేసివేస్తే-"

"అవును. అదే యోచిస్తున్నాను నేనుకూడ అలాగే జరిగించి తీరుతాను"

"మరి-ఆమెగారు వప్పుకోకపోతే చిక్కౌతుందండీ-"

"అదే ప్రయత్నిస్తాను. లేకుంటె చాలమార్గాలున్నాయి లే."

"భానుగారంటే జానకమ్మగారికి చాల దయకదాండి మరి యిలా చేయడం ఆవిడగారికి ఏం బాగుందండి."

"భానుకికూడ జానకంటె అధిక అనురాగం. అందుచేతనే భయపడుతున్నాను ఈసంగతి తెలుస్తే భాను ఆతనితో వివాహాన్ని తోసిపుచ్చి, జానకినిచ్చి ఆయనకు చేస్తుమంటుంది."

"అలాఅయితే కొంప ములిగిందన్నమాటే మీకోరిక అప్పుడు కొనసాగకుండ పోతుంది."

"ఇప్పుడు జరిగిపోయినవిషయం దీనితో ఏమీలేదు. నీవు మాత్రం ఈవిషయం రెండవచెవికి—"

"మీరు యింతగా చెప్పాలా'—మీదగ్గర బ్రతికేవాణ్ణి' మిమ్మల్ని కాదని నేను బ్రతకగలనాటండీ—"అని రంగయ్య చెపుతూండగనే భాను ఆస్థలానికి వచ్చింది

"ఏమిటే అమ్మా—రంగయ్యతో ఈదినం తీరికగా కబుర్లు చెబుతున్నావ్."

"అబ్బే—మీమాట కాదండబ్బా ఇదంతా మా స్వంత సొదండీ—"

"రంగయ్యా—నువ్వు వెళ్ళి నీపనులు చూచుకో-" అంటూ గోవిందమ్మగారు అతని ప్రసంగధోరణిలో అడ్డుపడి అక్కడనుంచి పంపివేసింది

"రంగయ్య సోదివింటూ కూర్చున్నావేమిటే నువ్వు."

"ఏదో చెప్పుకొంటూన్నాడు పూర్వపు వాడికుటుంబకష్టాల్ని"

"ఎంతఓపికే నీకు వాడిసోది వినడానికి."

"ఏంపని-దిగబడి కూర్చోపోడానికి."

"చూశావా ఈ ఉలుబనీను-"

"ఎక్కడిది."

"రెడీమేడ్ షాపులో కొన్నాను."

"చలికాలంలో కొనడంమాని వేసవికాలంలో ఉలుబనీను లేమిటి!—నీకేమైనా మతిపోయిందా?-"

"పేరు అల్లుతున్నానుగా. ఎవరికో అప్పుడుచూచి మాట్లాడు."

"నీకు కావాలయిది."

"ఊహూం-రేపు రావు కేంపుపెట్టుకొన్నాడుగా లెక్చరర్ గారితో అవి అన్నీ శీతలప్రదేశాలు. అంచేత యోచించి యిది ప్రెజంటేషనుగాయిస్తే ఆతనికి పనిచేసి, జ్ఞాపకచిహ్నంగా ఉంటుందికదా అనికొన్నానే. బాగుండలేదా నా ఊహ!-"

"పిచ్చిదానవు. ఏదోచెయ్యి."

"రేపు వెళ్ళేముందు చెప్పడానికి వస్తాడుగా. అప్పుడు ఆతనికి యిది బహుమానమంటూ బహూకరిస్తాను."

"జానకి ఏమి యివ్వబోతోంది ఆతనికి.

"దానికి ఆయనతో మాట్లాడడమంటేనే సిగ్గు. అది ఏమి యివ్వగలుగుతుంది. ఇంతకాలంనుంచి మనయింటికి వస్తూన్న ఆయ

నతో మాట్లాడడానికే పగ్గుపడితే యింకా ప్రపంచంలో యిది ఎందుకు పనికివస్తుందే!—"

"ఉంటుందిలే. నా జీవితం గూర్చి నీవు విచారపడక్కర్లేదు. అది నీకింకా అన్నివిధాల తెలిసైందేగ"

"ఏదో దాసిని వెనకవేసుకొని మాట్లాడతావ్. అది తెలివి తక్కువతనంటే నీకు కోపం నాకు మాత్రం లేదంటే అదంటే ప్రేమ!—"

"నీకు లేదా ఎవరింటిగారు!-నీకికూడా ఉండాలిగా నీకట్లు"

"అలా అనకే. నాకది అంటే మహాప్రాణాలున్నా—"

"హూం—అలానే ఉండాలనే నేను కోరేది" అని నిట్టూర్పు విడుస్తూ గోవిందమ్మ గడ్డనుంచి లేచింది.

'వెడతావేమే—'

'నాకేం పనిలేదా నీదగ్గర కూర్చుండడానికి' అంటూ ఆమె వెను తిరిగి చూడకుండా గబగబ వెళ్లిపోయింది భాను జాకెట్ కోసం కేక పెడుతూ తొలుబసిని బుజంమీద వేసుకొని మేడపైకి పరుగెత్తింది.

~~~

౪

"మీ వయస్సు?"

'యిరువది ఎనిమిది'

'ఇంతకాలం అవివాహితులుగా ఉండడానికి కారణం?'

'నా సోదరుణ్ణి గొప్పవానిగా పేరు ప్రతిష్ఠలలోనికి తీసుకొని వచ్చు కోరిక తప్ప నాకు పెండ్లి మీద కోరిక అంతగా ఉండేది కాదు'

'తమ్ముని చదువుకోసం మీరు వివాహాన్ని మానుకోవడం బాగుండలేదు. ఈ వయసులో వివాహం చేసుకోకుండా ఉండకూడదు కూడా.
~~~

'నాకు కోరిక అంతగా లేకపోవడంచేత ప్రయత్నించక ఊరుకొన్నాను.'

"మీది అగ్గిపెట్లవ్యాపారం కదూ?'

'అవును.'

'మీ వ్యాపారాన్ని గూర్చి మిమ్ముల్ని గూర్చి విన్నాను.'

'ఎవరివల్ల విన్నారు?'

'మీ కేశవరావు వల్లనే?'

'వాడిని ఎలా ఎరుగుదురు మీరు?'

'మా అమ్మాయి భర్త ఆఫీసులో పనిచేస్తుండె. ఆ కారణంచేత అతను మా యింటికి విరివిగా వచ్చేవాడు.'

'వచ్చినప్పుడు మా దుకాణంలోనికి కొనుక్కుంటున్నప్పుడల్లాగా ఒకటిరెండు మారులు నాతో వాడు అన్నాడుకూడాను. మీ రాకవల్ల మా యిల్లు పావనమైంది.'

'మీ వాడికి ఇప్పట్లో వివాహం చేస్తారా?'

'ఆ ప్రయత్నం ఇప్పటివరకు పెట్టుకొనలేదు."

'మీ వివాహం అయినాడ అలాంటి వివాహం ఎలా జరుగుతుంది లెండి. ఒక్క మాట మీతో మాట్లాడవచ్చాను."

"ఏమిటది?"

'మా యింటిలో నా మేనకోడలు ఒక అమ్మాయి వున్నది. అది కూడ పెండ్లి ఈడులో నున్నది. ఈ విషయం మీవాడు మా చెవిలో వేయడంచేత ఆ అమ్మాయిని మీకిచ్చి వివాహం చేయాలని నిశ్చయించుకొన్నాము.

'గొప్పయింటి బిడ్డను నావంటి వానికిచ్చి—

'అలా అనకండి మీ సాంప్రదాయకమే మాకు కావలసింది. అందులోనూ మీ గుణగణాలను వాకబుచేసి తెలుసుకొనే స్థిరపరిచాను. ఆ అమ్మాయికి కూడ తండ్రితప్ప తదితరులు లేరు. అతనికి

పొట్టజరిగిపోడానికి వాడికేదో వుంది. అంతేత దాని బాధ్యత నేను వహించాను అని గోవిందస్వామి అంటూంటే తలుపుకు జేరబడి కూర్చున్న రాజారావుగారి ముఖంలోకి సంబరపడుతూ-

"సరే అదేదో మీచేతులతోనే కానిచ్చి వాడితలమీద నాలుగు అక్షింతలు మీరే వేసెయ్యండి."

'ఎంతమాట పెద్దలు మీరుకూడ పూనుకుంటే ఈవారంలోనే ఆకాస్తా కాదనిపిద్దాం."

'ఈవారంలోనే!

'ఊఁ. మళ్ళీనెలలో మంచి ముహూర్తాలు లేవు. డబ్బుకోసం యోచించకండి పెండ్లికికావలసినది నేను పెట్టుకుంటాను.'

'అదికాదు నేను యోచించేది మా తమ్ముడు లేకుండా నా వివాహం జరగడం నాకిష్టంలేదు."

'అతడు ఎందుకండీ మీకింత హడావిడి! మేమంతా లేమండీ!.. అయినా కేంప్‌లో ఉన్నతనిని రమ్మనడం ఎందుకు. నేను చేసేది కాదంటూడా వచ్చి వదినెగారినిచూచి సంబరపడతాడు."

'అవును మీమంచిని కూర్చి పలుమార్లు మాతో చెపుతూనే వుండేవాడండి మాకేశవుడు అని అంగీకరించిన యువతితల్లి.

'రాజారావుగారూ! అనవసరంగా బోలెడు డబ్బు ఖర్చుపెట్టుకొని వెళ్ళిన ఆయన తిరిగి ఈకాస్త మహాకార్యంకోసం రప్పించడం ఎందుకండీ. రావడంతోనే యింటిలో వదినెను చూచిఆనందపడతాడండీ.

'ఊఁ... సరే. మీయిష్టం.'

'ఆ అమ్మాయిఅంటే ఆతనికి అధికగౌరవం ఆవిడ వదిన అయిందని తెలుస్తే బ్రహ్మరథం పట్టడూ!—"

'కానివ్వండి మీ యిష్టానికి వ్యతిరేకంగా మాట్లాడలేను.'

'ఆ అమ్మాయికి చిన్నతనంలోనే భర్తపోయినాడని తెలసి ఆమెపట్ల సానుభూతి తెలుపుతూ ఆతడు వ్రాసిన వ్యాసాలు."

"ఆమె విధవా ?—"

"అవును అది ఎరగని వయసులో భర్త గతించాడు. అప్పుడే అనేకసంబంధాలు వచ్చాయి కాని—అమ్మాయిని మీ కే యివ్వ తలంపుతో మీ కే ఖాయపర్చను మీ తమ్మునికి పూర్తిగా యిష్టమని చెప్పడానికి ఆతనిచేత వ్రాయబడ్డ ఈ వ్యాసాలే మీకు నిదర్శనం అంటూ బేగ్‌లోని ఆతడువ్రాసినవ్యాసాలకాగితాలు అతనిముందు విసరించి గోవిందమ్మ

"చూచానులెండి ఆ దినం బుక్‌పోస్టులో భారతిపుస్తకం రావడంతోనే నాకీ వ్యాసం చదివాను వాడి కోరికకూడ అటువంటి యంగ్ విడోస్‌కి చేయూతనివ్వమనే"

"అవును గదా!—మరి మీ వయస్సుకు మీరు పెళ్ళితో ఆమెను వివాహం చేసుకోవచ్చుగా. ఇదిగో ఆమెఫోటో చక్కనిచుక్క— మీకు తగిన భార్యకూడ ఇదిగో—చూడండి మీరుకూడ-" అంటూ ఆఫోటో ఆతని ముసలితల్లికి అందించింది గోవిందమ్మ. కాబోవు కోడల్ని కొంతసేపు ఆశతో కన్నులు పెద్దవి చేసి చూచింది ముసలితల్లి.

"చక్కగనే ఉంది నాకు అదృష్టం ఉందిరా బట్టే యిటువంటి కోడలు నాయింటికి రాబోతోంది. తొందరలోనే చేయండి వివాహాన్ని మీ యిష్టము వచ్చిన ముహూర్తానికి మేముకూడ సిద్ధం."

"మీరు ఏమంటారండీ రాజారావుగారు?"

"మీ యిష్టానికి వ్యతిరేకముగా మాట్లాడనని చెప్పాగా-అందులోనూ పెద్దలు మీమాట కొట్టివేయగలనా?—

"అయితే—యివే ఖాయపుమాటలు ముహూర్తం వ్రాయించి పంపుతాను."

"అలానే లెండి—"అన్నాడు రాజారావు అడకువ అగుపరుస్తూ గోవిందమ్మ వారిదగ్గరనుంచి సెలవుతీసుకొని కారులో వెడలిపోయింది.

♦ ♦ ♦ ♦

"నాకుపెళ్లా?—శనివారమా?—"

"అవును. శనివారమే ఆశ్చర్యపడతావేం!—"

"ఎవరితో నా వివాహం"

"ఒక వర్తకునితో—"

"నాయిష్టత తీసుకోకుండగనే నావివాహమా?

"నాయిష్టము నీ యిష్టముకాదా?

"ఇంతకీ ఆతనెవరో తెలుసుకోవటం నీధర్మం కదా"

"అందుకే చెప్తున్నాను ఇక్కడకు నాకోసం స్నేహంగా వచ్చే కేశవరావుగారి సోదరుడు నీకు వరుడు తెలిసిందా?—"

"ఆ మనిషికి సోదరుడు కూడ ఉన్నాడా?—"

"ఆ ఉన్నాడు ఆతనిలాగే ఉంటాడు-"

"నేను విధవనని తెలుసుకొంటే అస్సలు నన్ను త్యజిస్తాడు కదా."

"అలా జరగడానికు వీలులేదు. ఆ విషయం ఆతనికి ముందుగనే తెలియబరచి నీతో వివాహానికి ఒప్పించాను. ఆతడు నీ ఫోటో చూచిన తరువాత ఆనందంగా ఒప్పుకొన్నాడు కూడ."

"నాకు యిప్పట్లో వివాహం యిష్టంలేదు"

"కారణం?"

"నేను చేసే సంబంధం యిష్టంలేకా నీకు."

"అసలు నాకు వివాహమే అక్కరలేదు."

"నాకు తెలుసు నీ కోరికలు. రహస్యంగా జారిణిలా ప్రవర్తిస్తూ నా పరోక్షంలో నా భాను జీవితాన్నే త్రుంచవేస్తూన్నావ్"

"అత్తా ఏమిమాటలు!"

"నేనవ్రాసిన కత్తెవని తెలుసుకోలేకపోయాను. ఆ కేశవరావును వలలో వేసుకొని ఆతనినే చేపట్టకోరికతో భాను ప్రేమను అపహరించి—"

"అత్తా! అలా అనకు——భాను ప్రేమించుకొనే వ్యక్తిని ఆమె ఆనందాన్ని నేను ఆటంక పరచను——"

"నాకు తెలుసు నీ వయిగారపు మాటలు ఎంతటి కుటిల స్వభావము గలదానివో నేనే గ్రహించుకొని సిగ్గుపడితే——? ఇంకనూ మాటలతో మోసము చేసి——"

"అత్తా!——"

"చాలు ఇక ఆ పదాన్ని అలా పిలచి దహించుకొని పోయే హృదయము నుంటలో సేయని చిలక——"

"అత్తా నాలో దోషం వుంటే క్షమించవూ?——" అంటూ కంట నీరు పెట్టిందిజానకి."

"క్షమాపణా? నా ఇంటిలో చేరి నిన్ను బాగుచేసిన ఆదరణతో చూస్తూన్న మాకే ఈ అపకారాన్ని చేయసాహసించిన నిన్ను ఏమనాలి?"

అత్తా! నావల్ల భానుకు అపకారం జరగకూడదు. దాని ఆనందం కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నాను అవును——ప్రతి నిమిషం నన్ను ప్రేమించి ప్రియసోదరిలా చూచుకొంటూన్న నా భానుకి ద్రోహమే తలపెట్టాను. అన్యాయమే చేయ సాహసించాను. ద్రోహిని——ద్రోహినే నేను. నన్ను చీల్చినా ఈ కృతజ్ఞతకు తీరు శిక్షకాదు.

"జానకీ——"

"అత్తా!——క్షమించు. తెలియని తనంలో ఏదో చేశాను. కాని నేను కళంకిని కానని ప్రమాణముచేసి చెప్తున్నాను నామాట విశ్వసించు...

"అవును. నీ మెత్తని మనస్సు నాకు తెలుసు. నీవు తెలియకనే అలా ప్రవర్తించావని అప్పుడే గ్రహించాను——"

"భాను ఆతనిని మనసారా ప్రేమించినదని నాకు తెలుసు. కాని——నామనసు నాకు లోబడక తప్పుమార్గంపట్టి భానుకి అపకారం

చేయు సహకస్తుంది. ఇక్కడికు ఎక్కువయూలికి వచ్చాను. భాను వివాహం కేశవరావుతోనే జరగాలి. అప్పుడే భానుకి ఆనందం. ఆమె సంతోషమే నా సంతోషం—"

"జానకీ—ఎంత పిచ్చిదానవయ్యావు నీవు"

"అత్తా—నా తప్పిదాన్ని భానుకిమాత్రం తెలియచెయ్యకు. దాని మనసు బాధపడుతుంది. తెలియక చేసినదానికి నిన్నే క్షమాపణ వేడుతున్నాను. నామూలంగా నా భాను మనస్సు కలతచెందకూడదు."

"అలా జరుగనులే గాని ఒకటిమాత్రం తెలుసుకోవాలి నువ్వు"

"ఏమిటది ?"

"నీ వివాహం ఆ రాజారావుతో జరిగినగాని కేశవరావు భానుని చేసుకొన సమ్మతించడు. కాబట్టి నీవు ఆలోచించే—"

"అవును అలానే అనుకున్నాను కూడా అత్తా—మన భాను జీవితం సుఖపడ్డానికి సంతోషంతో ఏమైనా త్యాగంచేయడానికి సిద్ధంగనే ఉన్నాను. నీ యిష్టానికి ప్రతికూలంగా చెప్పను. తప్పక ఆతనిని వివాహమాడతాను. నాశరీరం—నాజీవితం ఆయనపాదసేవకే వినియోగించి తరించి ధన్యనౌతాను"

"నీమాటలకు నాలో యిదివరకు నీపట్లగల కఠినత అంతా కరిగి నీరౌతూంది. పూర్తిగా నీహృదయం తెలుసుకొనకుండ తూలనాడాను."

"లేదత్తా. నామంచికోసమే మాట్లాడి నాకు జ్ఞానబోధచేశావు. నాకెట్టి విచారంలేదు నీమాటలవల్ల—" అని జానకి అంటూ గోవిందమ్మను బుజ్జగిస్తూంటే భాను వచ్చింది.

"జానకీ—యిటు రా—ఈబొమ్మ గోడకుకొడదాం. ఈగదంతా డెకరేటు చెయ్యాలిమనం"

"దేనికోసం."

"తరువాత చెప్తాగా—" అంటూ భాను జానకి చేతిని పట్టుకొని లాగుకొనిపోయింది. గోవిందమ్మ వాళ్ళనుచూస్తూ నవ్వుతో లోనికిపోయింది.



౫

జానకివివాహం రాజారావుగారితో కరక్‌పూర్‌లోనే జరిగిపోయింది. జానకి భర్తపట్ల అధికగౌరవాన్ని చూపుతూ ఆదర్శగృహిణిగా చరించేది. ముసలి అత్త లక్ష్మమ్మకూడ ఆమె నడవడికను ఆనందపడుతూ ఆదరణ చూపేది. ఆమె ప్రేమించి పరిణయమాడదలచిన కేశవరావు తన సెలవదిగా త్వరలో యింటికి రాబోతున్నాడని తెలుసుకొన్నప్పటినుంచి జానకి గుండె ఆగినట్టయేది. అతని ఎదుట ఆయింటిలో తిరగడంగురించి జ్ఞప్తికి వచ్చినప్పుడు ఆమె హృదయంలో తుఫాను లేచేది.

ఆదినమే కేశవరావు రాబోతున్నాడని ముసలితల్లి రాజారావులు ఆనందపడుతూ అతనిరాకకోసం ఎదురు చూస్తున్నారు. అతను వచ్చేగంటలు దగ్గరపడేకొలదీ జానకిగుండె వేగంఎక్కువయి మనసు స్తంభించుకుపోయినట్లవుతూంది. జానకి వంటయిల్లు విడువకుండ పూరీల పెనందగ్గరనే కూర్చుండిపోయింది

„అమ్మాయి-జానకీ,-ఇంకా పూర్తి అవలేదా పూరీలు."

„ఇదో కొద్దిలోఉంది"

„వదినచేతి కమ్మనిపూరీలు ఈవాళ మా కేశవుడు ఆరగించి సంతసపడతాడు."

„——"

„అన్న వివాహమైందని ఉత్తరంవ్రాస్తే దానికి అధిక ఆనందంతో సంబరపడుతూ——

"అత్తగారూ-పీటిలో పుంచబ్బార సరిపోతుందా."

"ఆ. చాలు. వాడికి యిదేయిష్టం. పీటితో 'వదినగారిని మరీ మెచ్చుకొంటాడు. అమ్మాయి'-తలఅయినా రావ్వుకో లేదేమమ్మా ఈవేళ —"

"పసలతొందరతో—"

"నేను చూస్తాను లే పెందలకడ నవ్వుకో—"

"ఫరవాలేదులెండి. ఈ కాస్తా పూర్తిచేసి"

"వాడు వచ్చేటప్పటికైనా [illegible] తుడుచుకొని తల-"

"నాకు తలనొప్పిగా ఉంటుంది ఈపూట అందుచేతనే తలనువ్వుకో లేదు."

"ఆనాంగిల మొదటనే చెప్పలేకపోయావూ!—ఆతల నెప్పితో పొనందగ్గర ఎంతసేపు కూర్చున్నావు. లే-యిప్పుడైనా లే—"

"అయిపోయింది. ఈ కాస్తా పూర్తిచేసి లేస్తాను."

"శరీరంలో బాగుండనప్పుడు—"

"ఫరవా లేదు లెండి-"అంటూ జానకి తన పని తాను సాగించుకొంటూంది. అంతలో కేశవరావు మాట వినిపించింది వీధిలో, పెద్దకొడుకు రాజారావుకూడ పిలచాడు తల్లిని. ముసలితల్లి లక్ష్మమ్మ నవ్వుముఖంతో కేశవరావుని సత్కరించడానికి లోనికి తొందరగా నడచింది. జానకిమీద పిడుగు పడినట్లయి ముఖంనిండ ముచ్చెమటలతో వెనుతిరుగకుండానే ఆలస్యంగా వాయిలుతీస్తూ అవసరంలేకుండానే పదే మారులు పొయ్యిపూడుస్తూ; చేయికడుగుతూ చేసినపనులే పలుమారులు చేస్తూంది వంటయిల్లు విడచిపెట్టకుండ

"అబ్బాయి-మొన్ననే వస్తానన్నావుకదరా!-"

"ఆ మొదట అలానే వ్రాశాను. కాని-సెలవలు యివ్వడం ఆలస్యంచేశారు కాలేజీవాళ్ళు. కాబట్టి ఆతప్పు నాదికాదన్నమాట-" అని తల్లినిచూచి నవ్వాడు కేశవరావు ?

"ఎప్పుడు కొంటుగానే మాట్లాడ తావ్."

"అన్నా- కొన్నాళ్ళకి నీకన్నా సైన్ మెంబర్గా అధికలాభాలువచ్చి ఉండాలే ఏమైంది.-"

"అవును సరిగా మంచేర దిగినవెంటనే ఊళ్ళోధర పెరిగింది దానితో ఐదువేలు సలువుగా చేతికివచ్చాయి."

"ఆ అప్పుడే అనుకొన్నాను ధరపెరగడం పేపరులో చదివి."

"వదినెకు చూపావురా."

"లేదు ఎక్కడ- అన్నపెండ్లి జరిగినట్లు ఉత్తరం రాగానే అక్కడ నాస్నేహితునికి టీపార్టీయిచ్చాను."

"అది అన్నగారు గోవిందమ్మగారి పెట్టుబడులమీద జరిగింది. ఆ వివాహం జరిగినవెంటనే నీకు కబురు చేద్దామనుకొన్నా పోస్టుగానురా" అన్నాడు రాజారావు

"తెలియబరచినా రావడానికి వీలుండదని పరిస్థితులు అక్కడివి ఏదో దైవానుగ్రహంవల్ల జరిగిపోయినది మా వివాహం."

"ఇదంతా గోవిందమ్మగారి పెద్దమనసువల్లనూ పెత్తనంమీదా జరిగింది. ఆమె చాల ఉత్తమురాలు. నిన్నుకూడ తన దయచేతనే అన్నకు అలా దగ్గర ఉండి వివాహం చేసింది. ఆమెను గురించి ఆమె మాటకు కాదనరు."

'ఆ యింటికి పెత్తనం అంతా ఆమెదే చాలామంది వారు మనం అంటే అధిక దయ కూడాను వారికి అని సానుభూతి చూపాడు కేశవరావు

"రావోయి ముందు భోజనానికి కూర్చో. తరువాత మాట్లాడుదాం. అన్నాడు రాజారావు.

"కాదు అమ్మా !—వదినె ఎక్కడే ఏదీ నాకు చూపు."

"అమ్మాయి !—యిల్లా రా మరిది చూస్తాడట"

"— — —"

"సిగ్గుపడుతూన్నావా ?—"

"ఎందుకమ్మా సిగ్గు. రాత్రీ—నీ కుమారుని వంటివాడ్ని. ఎక్కడ !—వంట యింటిలోనా—" అని సంబరపాటుతో లోనికి వెళ్ళబోయాడు కేశవుడు. రాజారావు ఆపి . పిచ్చి సంతోషానికి నవ్వుకొని సిగ్గుతో పక్కగదిలోనికి పోయాడు.

"ఉండరా— ఆ వెళ్లతో లోనికి వెళ్ళకు నేను తీసుకొనివస్తా నుండు వదినను." అంటూ లక్ష్మమ్మ అతనిని చేయిపట్టుకొని ఆపి లోనికి వెళ్ళింది. కేశవరావు ముహంలో ఆనందాన్ని ఉప్పరుస్తూ అక్కడనే రెండు నిమిషములు నిలచి, కుర్చీ లాగుకొని కూర్చుంటూ జోడుత్రాళ్ళను విప్పుకొంటూన్నాడు.

'రా అమ్మా—వాడు నీకు సోదరునివంటి వాడు. సిగ్గుపడకు వాడికి ఎగతాళికలు లేకుండా తిరగడ మలవాటు. అందరూ అలానే ఉండాలంటాడు. వాడికి మన్ననలు అక్కరలేదు. రాఅమ్మా.—'

ఒదినా ?—" అన్నాడు కేశవరావు తలకప్పుకొని బలవంతం మీదవచ్చి గోడకు అంటి పెట్టుకొన్న ఆమెనుచూచి ఆమె తలఎత్తకయే ఊరుకొంది. ఆమె స్వరూపును చూడడంతోనే ఆతని కనుబొమలు ఆశ్చర్యంతో ముడిపడ్డాయి.

'ఎవరూ ?—జానకా ?—"

"అవునురా. ఈమె నీకు యింతకుముందు తెలుసా ఏమిటి !— అవునులే గోవిందమ్మగారి యింట్లోనే ఈ పిల్ల చాల రోజులబట్టి ఉం దట. నీవు—"

"ఏమిటి జానకా ?—"

"అవును. ఆ అమ్మాయి—"

"జానకీ !—నీవా ?—నా వదినెవా ?—" అంటూ ఓ నిమిషం ఆమెవంక తేరబారచూచి యిహమాట్లాడలేక తన దృష్టిని

నెమ్మదిగా తనకోడు తాగిస్తూ మీదికి మసల్చాడు అతని ఆశ్చర్య పదాలు ఆమెలో సాయంకాలేగిట్టాయి పాపం చూడాలి ఉన్నా. ఆమె కండ్ల లోంచి రెండుముక్కలు చిందాయి, ఇహ అక్కడ నిలువలేక జానకి లోనికి పోయింది. లక్ష్మమ్మగారు ఆ దృశ్యాన్ని అర్థం చేసుకోన లేక వాళ్ళయిద్దరిని చూస్తూ ఊరుకుంది ఓ క్షణం.

"జానకిని గోవిందమ్మగారి యింటిలోనుంచి ఉంటావు యిది వరలో—'

"ఆ చూచానులే అన్నా ఎక్కడ"

"ఆ ప్రక్కనున్న ఇంట్లో."

"సరే భోజనం వడ్డించు అమ్మా—అన్నకీ వడ్డిస్తున్నా"

"వంట యింట్లో కూర్చోవడానికి పీటలు వేశాను."

"ఉహూ—ఈ గదిలోనే శుభ్రంగా ఉంటుంది. ఇక్కడనే వడ్డించు."

"కూర్చోండి. వదినె వడ్డిస్తుంది."

"—ఊహూ— నీవు—"

"ఆడవాళ్ళకు ఉండవలసిన సిగ్గు నీ కేమిటిరా వదినెనుచూస్తే నీకే సిగ్గా!—"

"ఏదో ఒకటి. కడుపుమండుతోంది. తొందరగా వడ్డించు." అంటూ మాటలలో కొంచెం విసుగుని చూపెడుతూ అన్న ఉన్నగది లోనికి నడచిపోయాడు. లక్ష్మమ్మ నవ్వుకొంటూ లోని పీటలు తీసుకొనివచ్చి గదిలో వేసింది. జానకి తనశరీరంలో స్వస్థతగా లేదనిచెప్పడంచేత లక్ష్మమ్మగారే అప్పుడువడ్డించారు యిద్దరు కుమారులకూ.

◆ ◆ ◆

జానకి కేశవరావుకి అగుపడకుండ యింటిలో దినాలుగడుపుతూ హృదయభారంతో కేశవరావుకూడ ఆమెవంక కన్నెత్తి చూచేవాడు.

కాదు. రాజారావుసమాత్రంగనికి సురదులు కలసితిరుగడం చూడాలని చాల కుతూహలం పడేవాడు వారిద్దరిని లిన సమయమున మాట్లాడకుండడం, ఆమెపట్ల గౌరవం చూపడమే కావాలని తృప్తి పరచుకొని ఆపని యత్నమును విరమించుకొన్నాను.

ఆదినం ఆదివారం రాజారావు యిరువదిమైళ్ళ దూరములో ఉన్న సంతకు తన మనుష్యులతో వ్యాపారంకోసం వెళ్ళాడు. ఆదినం లక్ష్మమ్మకు జ్వరంగా ఉంది. జానకే కేశవరావుయొక్క సంరక్షణను చూడవలసిఉంది. ఆనాడు మధ్యాహ్నం కేశవరావుకి భోజనం వడ్డించి చాల సేపుచూచింది ఆతడు తనగదివిడచి బయటకు రానేలేదు. నెమ్మదిగా ఆతని గదిదగ్గరనుంచి సమాధానం లేదు. ఆతను వస్తాడుకదా అని చాలసేపు చూచింది. కాని లాభంలేకపోయింది. అప్పూటు ఆమెకూడ భోజనం చేయకుండ వస్తుఉంది. ఆతని కోపానికి కారణం తలచుకొన్నప్పుడు ఆమెగుండె చలించి కంఠంవెంట వేడినీరు పమిట ఎత్తుమీద పడి చిందాయి. సాయంత్రం ఎనిమిదిఅయింది లక్ష్మమ్మకు జ్వరం-దగ్గా తీవ్రంగా ఉండడంచేత ఆనాడు ఆరాత్రికూడ భోజనం చేయనంది. ఎనిమిదిన్నర అయింది కేశవరావుని భోజనానికిరమ్మని పిలువడానికి ఆమెగుండెకు ధైర్యం చాలిందికాదు. తొమ్మిదికొట్టింది కేశవరావు ఆతని గదివదలి రాలేదు. జానకి ఆతనికి నురల అన్నంతోపాటు అన్ని ఆహారసామగ్రులు వడ్డించి జారేగుండెను పదిలపర్చుకొంటూ లేనిధైర్యం తెచ్చుకొని ఆతనిగది ప్రవేశించింది. కేశవరావు కిటికీతలుపు తెరచి చీకటిలోనికి చూస్తున్నాడు. టేబులుమీాది లైటు అద్దంలో మెరుస్తూ అగుపిస్తూంది. ముక్కల అరపులు సన్నశబ్దంతప్ప ఆగదిలో మరి ఏచప్పుడూ లేదు.

"-భోజ-నాని-కి-" అంది జానకి పణకేకంఠంతో." కేశవరావు వెనుతిరిగి చూచాడు అక్కడనుంచి కదలకుండానే, ఆచూపులో

చాల తీవ్రత అగుపించింది. సరళ జవాబు చెప్పకుండానే ఆచీకటి లోనికి చూస్తున్నాడు.

"-భోజనంచెయ్యండి మధ్యాహ్నంకూడ—"

"భోజనం!—నాకా-వద్దు. నాకు కడుపునిండుగనేఉంది."

"కేశవా-కోపిస్తూన్నావా?—"

"నాకాకోపం!-ఎవరిమీద!గోరువెచ్చని కన్నీళ్ళతో దోసిలిని నింపుకొంటూన్నాను. నాలో కోపంకూడ ఎక్కడుంది!—"

"విచారిస్తున్నావా?-నా కృతజ్ఞతకు దుఃఖ పడుతున్నారా? కేశవా!-అవి అన్ని కలలోని దృశ్యాలు అనే తృప్తితో ఊరటచెంది శాంతిగా—"

"శాంతా?-హా శాంతి!—ఈజన్మకు యిహ శాంతిలేదు. రంపపు కోతవంటి ఈవిరక్తవిచిత్రంలో నాకు సుఖంలేదు—వెళ్ళు—"

"కేశవా?—"

"చాలు-యిహనన్ను అలాపిలువకు. వెళ్ళు- నీమాటలతో మళ్ళీ నన్ను వెర్రిఎత్తించ ప్రయత్నించకు ఇప్పటికే నామనస్సు నాది గాకుండ—"

"భ్రమపడుతున్నావు—"

"ఆ ఆభ్రమే నన్నీవిధంగా వికలతపరచింది. నమ్మేను-మాట యిచ్చిన జానకి దగాపరుస్తుందని ఏలా అనుకొంటాను-"

"నా అసహాయతవల్లనే జరిగింది. వేడుకొంటూన్నాను మిమ్మల్ని ఈవిషయంలో-నేను—"

"లోపల వేయిటన్నుల మాలిన్యాన్ని దాచుకొని. తీపిగా దొంగ అనురాగాన్ని—కృత్రిమ సౌజన్యాన్ని నటించి—"

"అవును. అప్పట్లో కన్యగా నిన్ను ప్రేమించాను. ఇప్పుడు నిన్ను ప్రేమించి పెంచుతూన్న అన్నగారిభార్య నయ్యాను నన్ను వదెనగా తలచి మాతృభక్తితో చూడవలసిన ధర్మం నీలోనూ—"

"అన్న !....నా కే ద్రోహం తలపెట్టాడు నా అన్న దీనికి నివాడు అందమే కారణమైంది"

"—అన్ననే దూషిస్తున్నావా ?—."

"ప్రాణాలకంటె తియ్యని నా ఆశలను—స్వప్నాలనూ తన లోనికి లాక్కున్న మృత్యుస్వామి నా అన్న."

"ఆ !- రావూ !—ఈ నిమిషంవరకు నిన్ను తనప్రాణంకంటె ఎక్కువగా ప్రేమిస్తూన్న నీ అన్నగారినే—"

"—ఉష్-నా అహంకారం నన్ను దహించివేస్తోంది. నా అన్న నే - నేను తిట్టానా ?-పాపం-ఆయనకే తెలుసు !-అర్థాన్ని-నిరాశ - ప్రయత్నించి పారదోలి ఎట్లానో ప్రాణాలు నిలుపుకొంటు న్నాను—" అన్నాడు ఆవేశంగా ఆతని వేదనంతా కరిగి కన్నీరుగా మారింది. ఆతని పరిస్థితిని గమనిస్తూ జానకి తన కండ్లవెంట జారే కన్నీటిని తుడుచుకొంటూ—

"రావూ - వెనుకటి విషయాలు ఒక కలగా తలచి మరచిపో. చూడూ - ఇప్పుడు నేను నీవదినను నీవు నాసోదరుడవు -"

"- జానకీ - కాదు - వదినా -" అని కండ్లుమూసుకొని పరుపు మీద పడ్డాడు కేశవరావు. జానకి ఆతనిపరిస్థితిని చూచి భరించలేని హృదయవేదనతో అక్కడనుంచి కదలిపోయింది.

౭

"ఏమన్నాడు !—"

"నన్ను చూచి మొదటమాటలాడనేలేదు."

"కారణం !—"

"అదే మొదట తెలుసుకొనలేక తబ్బిబ్బుపడ్డాను—"

"ఇంతకీ ఏమి తేలింది."

"ఏమి తేలుతుంది!—నీవు చేసిన నీచపుపని తెలిసి నాకేసిగ్గు వేసింది."

"అంటే—"

"అంటేనా!- నీకు తెలియదూ?—"

"అసలు విషయం చెప్పకుండ చురచురమంటే ఎలా?"

"ఆయన జానకినే ప్రేమించారట ఆసంగతి తెలిసి అన్యోన్యంగా ప్రేమించుకొన్న వాళ్ళ ప్రేమను నాకోసం త్రుంచి ఆతడు వచ్చు లోపల దానిని ఆయన అన్నకు కట్టిపెట్టావట."

"వాళ్లు ప్రేమించుకొన్నట్లు నాకెలా తెలుసు!—"

"నాకూ అన్నీ అర్థమైనాయి ఆతని మాటిమాటలతో విషాదకరంగా పాపం ఆ అమాయక జానకి ప్రేమను నాకోసం—"

"ఆ రావు నీకు తగినవాడని—"

"అమ్మా—యిష్టము లేని ఆవరుడు నాకెందుకు!—మన జానకి సుఖం మనదికాదా!—వారి ఏండోరుల ప్రేమ నీకు తెలసినప్పుడు నాతో ఎందుకు చెప్పకుండమరుగుపరచావ్. పిచ్చితల్లీ —నాకు తగిన భర్త లభించకపోతే అవివాహితగనే ఉంటానుగా నాకోసమని దాని జీవితం ధ్వంసం చేయపూనికొని, ఆపాపం నీవు—"

"అవును—పాపమే చేశాను. అది అమాయికపిల్ల. దానిని నీకోసం ఆరావుతో వివాహం మానవలసినదిగా కోరుతూ రాజారావునే వివాహం చేసుకొనమని నిర్బంధించాను. అలా జరగనిఎడల కేశవుని ప్రేమ నీకు లభించదని నచ్చ చెప్పాను. అదిపాపం—"

"అమ్మా—ఎంతపనిచేశావ్."

"అది పాపం—నీకోసం—నీ ఆనందంకోసం తన జీవితాన్ని త్యాగం చేస్తానంది నిన్ను ఆనందపరచడానికి తాను ఏమైనా చేస్తానని మాట యిచ్చింది. ఆమాట ప్రకారమే ఆతనిని వివాహమాడి దుఃఖమయ జీవితాన్ని సాగిస్తూ—"

"నా కోసం జానకి త్యాగంచూపి తన జీవితాన్ని ధ్వంసంచేసుకొంది. ముందుగా నాతో నైనచెప్పకుండ యుక్తతలేని ఈ వివాహానికి ఒప్పుకొని నరకమనుభవిస్తోంది. అమ్మా—ఎంత తెలివి తక్కువగా ప్రవర్తించావ్—అంటూ లేచి ముందుకు నడుస్తోంది భాను. గోవిందమ్మ ఆమెకు అడ్డుగా నిలచి—'

"ఆగు—ఎక్కడికి వెళ్లదలచావ్"

"వదులు—నా జానకికి క్షమాపణ చేసుకొంటాను నీకు బదులుగా నేనే కాళ్లమీద పడతాను—" అంటూ విడిపించుకొని భాను బయటకు నడచింది. గోవిందమ్మ మాటరాక నిశ్చేష్టతతో నిలచి పోయింది.

జానకి ఆ దినం నూటఐదు డిగ్రీలజ్వర తీవ్రతలో ఉంది. ఇంటిలో అందరూ గాబరాపడుతూన్నారు. డాక్టరు ఆమెను కనిపెట్టి కోలుకోలేని బలహీనత యిలా నామగావచ్చి జ్వరంలోనికి దింపిందని చెప్పాడు. రాజారావు లక్ష్మమ్మలు మంచం విడువకుండ కూర్చున్నారు. కేశవరావు డాక్టర్లను తీసుకొని వస్తూ యితరపనులు చూసుకొంటూన్నాడు.

సాయంత్రం ఆరు అయింది. భాను ఆ గదిలోనికి తొందరగా వచ్చి మంచంమీద నిరసస్థితిలో ఉన్న జానకిని చూచింది. దానితో ఆమెగుండె ద్రవించి కండ్లవెంట అశ్రుయుక్తంగా కన్నీళ్లు జారాయి. పరుగెత్తుకొనివచ్చి జానకిమీదకు వాలింది.

"జానకీ—ఏమిటె నీకీ దుస్థితి దిగులుపడుతూన్నావా?—చెప్పు—'

"భానూ—భయపడకు—నాకేం ప్రమాదంలేదు"

"జానకీ—నీ పట్ల అన్యాయం జరిగింది నాతల్లి తప్పుక్షమించు అని యింకా ఏమో చెప్పబోయింది. ఆ ఉబికే దుఃఖంతో యిహా మాట్లాడలేక పోయింది. జానకి ఆమెతల నిమురుతూ కండ్లతడిపెట్టింది

ప్రాంతమున కుర్చీలోనుంచి చూస్తూన్న కేశవరావు నెమ్మదిగా అక్క-డకు చేరుకొన్నాడు. రాజారావు తెలియనితనంతో జానకీ భానుల వంక చూస్తూన్నాడు. జానకి బరువుగా కేశవరావువంక చూచింది.

"సారా! క్షమించండి —" అంటె కేశవరావు వంక చూచి—"

"ఏ-వి-నె-గా-రూ"

"ఆ!—ఎప్పటికి—విన్నా-ను. బాబూ—కేశవరావూ-"

"ఏమి కావాలి."

"ఇటు—కూర్చో—" అని కేశవరావుకి సంజ్ఞచేసింది. కేశవరావు ఆమెకు అవతలప్రక్కగా మోకరించి కూర్చున్నాడు మా చంద్రప్రక్కన జానకి నెమ్మదిగా రాజారావువంక దృష్టి మరల్చింది.

"మీకు శ్రీమతిన్ని-ఎక్కువ-సౌఖ్యాన్ని చేకూర్చలేక—' పోయాను. వృద్ధజీవిని—"

"జానకి—ఏమిటా మాటలు. భయపడకు—" అన్నాడు రాజారావు.

"ఒక్క- కోరికమాత్రం. నా మరదివివాహాన్ని నేను చేయాలను కొంటూన్నాను. మీరు అనుజ్ఞయిస్తే—"

"జానకీ—ఈ స్థితిలో కేశవునికి వివాహాన్ను చేయదలచావా? నీకు ఆరోగ్యం చేరుకొంటె త్వరగా వధువును చూచి—

"వధువా?—ఇక్కడనే ఉంది. నా భానే ఆతనికి—తగిన వధువు—"

"భానా?—వారు గొప్పవారుకదా—" అన్నాడు రాజారావుఅమాయకంగా.

"మీకు తెలియదు—భాగ్యంకంటె వారి ప్రేమగొప్పది"

"జానకీ-ఇదేమిటి—ఏమి చేయబోతున్నావ్!—"

“భానూ—నా అవసాన కాలంలో ఈఒక్క కోరికే మీ యిద్దరూ చెల్లించండి. దానితో నా ఆత్మకు తృప్తి కలుగుతుంది-” అంటూ జానకి భాను కేశవరావుల చేతులుకలిపి, భర్తచేతినితీసి వారి చేతులమీద ఉంచుతూ అందరివంకా తేరి బారచూచి కన్నుమూసింది. ఆమె ముహం అప్పుడుకూడ చిరునవ్వుతో అగుపడి తన తృప్తిని సూచించింది.

జానకి చావుతో రాజారావు యిహ పెండ్లే చేసుకొనలేదు. భానూ కేశవులకు కలిగిన ఆడశిశువునకు జానకి అని నామకరణంచేసి రాజారావే ఆదరణతో పెంచుతూ, జానకిని యిష్టదేవతగా కొలుచుకొంటూండేవాడు. జానకిఫొటోకి పూలమాల అలంకరించడం భానూ కేశవుల నిత్యకృత్యములలో ముఖ్యమైనదిగా యిప్పటికీ పరిగణింపబడుతూనేఉంది.

శ్రీ కొండపల్లి ప్రెస్, రాజమండ్రి. 1943.

వైద్య గ్రంథములు.



	రూ.	అ		రూ.	అ
శార్ఙ్గధరసంహిత	3	0	గోసాయిగుటికలు పెద్దది	0	4
వస్తుగుణప్రకాశిక	5	0	బైరాగిగుటికలు పెద్దది	0	
తిబ్బెఅక్బరుసాహిఅను యూనానీగ్రంథము	6	0	నాడీపరిజ్ఞానం	0	8
సర్వమూలికాయోగమఞ్జరి		0	నలభీమపాకశాస్త్రం	0	12
చరకసంహిత (శ్రీ॥ కృ॥	6	0	మిలటరీపాకశాస్త్రం	0	12
అనుభవదీపిక డిటో	1	0	వస్తుగుణప్రదర్శిని 200 పే॥	1	0
భస్మప్రకాశిక డిటో	1	0	ధన్వంతరివిజయం	0	10
ఆంధ్రభైషజ్య రత్నావళి (శ్రీ॥ కృ॥	2	0	స్త్రీజనకల్పతరువు	1	0
			దంతవైద్యం	0	8
			అశ్వలక్షణసారం	0	8
బసవరాజీయము	7	0	పర్బత్తుపాకావళి	0	8
ఆంగ్లేయౌషధగుణదీపిక	4	0	చికిత్సారత్నం గ్లేజు	0	12
సిద్ధమూలికారహస్యం	1	0	వైద్యరహస్య చింతామణి 1 వ భా॥	0	12
పులిప్పాణివైద్యం	1	0			
యూనానీవైద్యామృతం	0	8	డిటో 2 వ భా॥	0	12
కుసుమరోగనివారిణి	0	12	శతలేహ్యపాకావళి	0	8
గృహవైద్యము 1 భాగము	0	12	నేత్రదర్పణం	0	8
డిటో 2 భాగము	0	12	బాలగ్రహచికిత్సలు	0	4
ఆయుర్వేదవైద్యామృతం	0	12	డిటో చిన్నసైజు	0	2
సుఖరోగచికిత్సలు	0	8	అనుపానమంజరి	0	8
విషవైద్యము	0	8	సహదేవపశువైద్యం	0	6
రసప్రదీపిక	0	10	వ్రణచికిత్సలు	0	8
సద్వైద్యజీవనం	0	8	భస్మప్రదీపిక	0	12

కోపల్లి వేంకటరమణారావుగారి

సాంఘిక స్టేజినాటకములు.

ఓన్లీడాటరు	1	0	0
భాగ్యరేఖ	1	0	0
క్లాసుమేట్సు	1	0	0
గరల్ వైఫ్	1	0	0
పెట్టవారిమగడు	1	0	0
బలే పెండ్లిండ్లు	1	0	0

కొప్పరపు సుబ్బారావుగారి

రోషనార	1	0	0
తులసీదేవి ము. వెం. చెన్నకేశవులు	1	4	0
కనక్తార చం. కేశవదాసుగారు	1	4	0

గు. అప్పారావుపంతులుగారి

కన్యాశుల్కము	1	8	0

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు.
బుక్సెల్లర్సు, రాజమండ్రి.